23-04-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రిని స్మృతి చేసే అలవాటు చేసుకున్నట్లయితే దేహీ-అభిమానులుగా అయిపోతారు, నషా మరియు సంతోషం స్థిరంగా ఉంటాయి, నడవడిక బాగవుతూ ఉంటుంది"

ప్రశ్న:- జ్ఞానామృతాన్ని తాగుతూ కూడా చాలామంది పిల్లలు ద్రోహులుగా అయిపోతారు - ఎలా?

జవాబు:- ఎవరైతే ఒకవైపు జ్ఞానామృతాన్ని తాగుతూ, మరొకవైపు వెళ్ళి అశుద్ధమైన పనులు చేస్తారో అనగా ఆసురీ నడవడిక నడుచుకొని డిస్ సర్వీస్ చేస్తారో, ఈశ్వరుని పిల్లలుగా అయ్యి తమ నడవడికను సరిదిద్దుకోరో, పరస్పరంలో మాయావీ విషయాలను మాట్లాడుతూ ఉంటారో, ఒకరికొకరు దుఃఖితులుగా చేస్తూ ఉంటారో, వారు ద్రోహులు. బాబా అంటారు, పిల్లలూ, మీరు ఇక్కడకు అసురుల నుండి దేవతలుగా అవ్వడానికి వచ్చారు, కనుక సదా పరస్పరంలో జ్ఞాన చర్చ చేసుకోండి, దైవీ గుణాలను ధారణ చేయండి, లోపల ఏవైతే అవగుణాలు ఉన్నాయో, వాటిని తొలగించండి. బుద్ధిని స్వచ్ఛంగా, శుద్ధంగా చేసుకోండి.

గీతము:- భాగ్యాన్ని మేల్కొల్పుకొని వచ్చాను... (తక్దీర్ జగాకర్ ఆయీ హూ...)

ఓంశాంతి. పిల్లలు పాటను విన్నారు మరియు పిల్లలే పాడారు. ఏ స్కూల్ కైనా వెళ్ళినప్పుడు, ఈ పరీక్ష పాస్ అవుతాను అని భాగ్యం బుద్ధిలో ఉంటుంది. బుద్ధిలో భాగ్యం యొక్క లక్ష్యం-ఉద్దేశ్యం ఉంటుంది. ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు, మనం మన భాగ్యంలో కొత్త ప్రపంచాన్ని ధారణ చేసి కూర్చున్నాము. కొత్త ప్రపంచాన్ని రచించే పరమపిత పరమాత్మ ద్వారా మనం వారసత్వాన్ని తీసుకునే భాగ్యాన్ని తీసుకొని వచ్చాము. ఏ వారసత్వము? మనుష్యుల నుండి దేవతగా లేక నరుని నుండి నారాయణునిగా అయ్యే వారసత్వము. ఈ రావణుడి భ్రష్టాచారీ రాజ్యం నుండి తీసుకెళ్తారు. ఇది రావణుడి భ్రష్టాచారీ రాజ్యము, భ్రష్టాచారులు వికారాల ద్వారా జన్మ తీసుకుంటారు మరియు వికారులనే భ్రష్టాచారి అని అనడం జరుగుతుంది. భగవానువాచ, కామం మహాశత్రువు, మీరు దీనిపై విజయం పొందాలి, అప్పుడే శ్రేష్ఠాచారిగా అవుతారు. భారత్ యే భ్రష్టాచారిగా, భారత్ యే శ్రేష్ఠాచారిగా అవుతుంది. మురికిపట్టిన వస్త్రాల వంటి వారినే భ్రష్టాచారి అని అంటారు. సత్యయుగంలో భ్రష్టాచారులు ఉండనే ఉండరు ఎందుకంటే అక్కడ మాయా రాజ్యమే లేదు. ఈ సమయంలో ఉన్నదే రావణ రాజ్యము. అందరిలో 5 వికారాలున్నాయి. సత్యయుగంలో కూడా ఒకవేళ రావణ రాజ్యం ఉన్నట్లయితే, అక్కడ కూడా రావణుడిని కాల్చేవారు. అక్కడ ఈ విషయాలు ఉండవు. అక్కడ శేష్ఠాచారులు ఉంటారు. భ్రష్టాచారీ ప్రపంచంలో ఎవరైనా ఉన్నత హోదాలో ఉంటే అందరూ వారిని గౌరవిస్తారు. ఎలాగైతే సన్యాసులు చాలా మంచి హోదాలో ఉన్నప్పుడు అందరూ వారిని గౌరవిస్తారు, ఎందుకంటే వారు పవిత్రంగా ఉంటారు, అందుకే మనుష్యులందరూ వారిని మంచివారని భావిస్తారు. గవర్నమెంట్ కూడా వారిని తమకన్నా మంచివారని భావిస్తుంది. వారిని తమ రాజ గురువుగా కూడా చేసుకుంటుంది. సత్యయుగంలోనైతే గురువుల పేరు ఉండనే ఉండదు. గురువు అనగా సద్గతినిచ్చేవారు. శాస్త్రాలలోనైతే కథలను తయారుచేసేసారు. ఎవరిలోనైతే బ్రహ్మ జ్ఞానం, రాజయోగ జ్ఞానం ఉండేది కాదో, రాజా జనకుడు వారిని జైలులో వేసారు. ఎప్పుడైతే వారికి రాజయోగ జ్ఞానం లభించిందో, అప్పుడు సెకెండులో జీవన్ముక్తిని పొందారు. భ్రష్టాచారి అంటే అర్థం కేవలం లంచం మొదలైనవి తీసుకోవడమే కాదు. అలా కాదు. తండ్రి అంటారు, మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, అందరూ భ్రష్టాచారులు ఎందుకంటే అందరి శరీరాలు వికారాల ద్వారా జన్మించాయి. మీ శరీరం కూడా వికారాల ద్వారానే జన్మించింది. కానీ ఇప్పుడు మీరు స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రికి చెందినవారిగా అయ్యారు, దేహాభిమానాన్ని వదిలేసారు, అందుకే మీరు పరమపిత పరమాత్మ ముఖ వంశావళి, ఈశ్వరీయ సంతానము. పరమపిత పరమాత్మ వచ్చి ఆత్మలైన మిమ్మల్ని తమవారిగా చేసుకున్నారు. ఇవి చాలా గుహ్యమైన విషయాలు. ఆత్మలైన మనం పరమపిత పరమాత్మ వంశావళిగా అయ్యాము. ఆత్మ బాబా అని అంటుంది. సత్యయుగంలో ఆత్మ, పరమాత్మను బాబా అని ఏమీ అనదు. అక్కడైతే జీవాత్మ, జీవాత్మను బాబా అని అంటుంది. మీరు జీవాత్మలు. ఇప్పుడు బాబా అన్నారు, స్వయాన్ని ఆత్మ అని నిశ్చయం చేసుకొని పరమాత్మను స్మృతి చేయండి. బ్రాహ్మణులైన మీది అందరికన్నా ఉత్తమమైన జన్మ. ఆత్మ అంటుంది, మేము మీ పిల్లలుగా అయ్యాము. గర్భం ద్వారా ఏమైనా వెలువడ్డామా. బాబాను గుర్తించి వారికి చెందినవారిగా అయ్యాము. శివబాబా, మేము మీకు చెందినవారమే మరియు మీ మతంపైనే నడుచుకుంటాము. ఎంత సూక్ష్మమైన విషయాలు. బాబా అన్నారు, ఎప్పుడైతే బాబా వద్దకు వెళ్తామో, అప్పుడు, మేము శివబాబా ఎదురుగా కూర్చున్నామని నిశ్చయం చేసుకోండి. ఆత్మ కూడా నిరాకారము మరియు శివబాబా కూడా నిరాకారుడు. శివబాబా స్మృతితోనే వికర్మలు

వినాశనమవుతాయి. స్మృతి చేయకపోతే భ్రష్టాచారిగా అవుతారు. ఎంత కఠినమైన విషయాలు, కానీ చాలా మంది పిల్లలు, నేను ఆత్మను, పరమపిత పరమాత్మ ఒడిలో కూర్చొన్నానని మర్చిపోతారు. మర్చిపోయిన కారణంగా ఆ నషా మరియు సంతోషం ఉండవు. బాబాను స్మృతి చేసే అలవాటు ఏర్పడినట్లయితే దేహీ-అభిమానిగా అయిపోవాలి. విదేశాలలో చాలామంది పిల్లలు ఉన్నారు, సమ్ముఖంగా లేరు. కానీ బాబాను స్మృతి చేస్తారు. బాబాను చాలా ప్రేమగా స్మృతి చేయాలి. ఎలాగైతే ప్రేయసి, ప్రియుడిని ఎంత ప్రేమగా స్మృతి చేస్తుంది. ఉత్తరం రాకపోతే ప్రేయసి చాలా హైరానా పడుతుంది. ప్రేయసులైన మీకు ఎన్నో దెబ్బలు తిన్న తర్వాత ప్రియుడు లభించారు, కనుక స్మృతి మంచిగా ఉండాలి. నడవడిక కూడా చాలా మంచిగా ఉండాలి. ఆసురీ నడవడిక ఉన్నవారి గొంతే ఎండిపోతుంది. బాబా నడవడికతోనే అర్థం చేసుకుంటారు - వీరు స్మృతి చేయడం లేదు అందుకే ధారణ జరగడం లేదు అని. సేవ చేయలేరు కనుక పదవిని కూడా పొందలేరు. మొట్టమొదట అయితే తండ్రికి చెందినవారిగా అవ్వాలి. బి.కెలుగా అవ్వాల్సి ఉంటుంది. బి.కె లకు తప్పకుండా శివబాబా స్మృతే ఉంటుంది ఎందుకంటే తాతగారి నుండి వారసత్వం తీసుకోవాలి. స్మృతిలో ఉండడము చాలా శ్రమతో కూడినది. భోగ్ పెట్టడం జరుగుతుంది, మేము అది తింటున్నాము కనుక బుద్ధియోగం బాబాతో జోడించబడుతుంది అని ఇలా ఎవ్వరూ భావించకండి. ఇలా కాదు, ఇదైతే శుద్ధ భోజనము. కానీ ఆ శ్రమ చేయకపోతే ఏమీ లభించదు. శ్రేష్ఠాచారిగా స్మృతితోనే అవుతారు. పవిత్రత ఫస్ట్. ఆత్మను శుద్ధంగా చేసుకునేందుకు యోగబలం కావాలి, నీటిలో స్నానం మొదలైనవి చేయడంతో పావనంగా అవ్వలేరు ఎందుకంటే పతితంగా ఆత్మనే అవుతుంది. ఆభరణం అసత్యమైనది, బంగారం సత్యమైనది అని ఏమైనా అంటారా. వారు, ఆత్మ శుద్ధమైనది, ఆభరణం (శరీరం) అసత్యమైనది, దానిని మేము స్వచ్ఛంగా చేస్తాము అని భావిస్తారు, కానీ అలా జరగదు. ఆత్మ ఒకవేళ శుద్ధంగా ఉంటే శరీరం కూడా శుద్ధంగా ఉంటుంది. ఇక్కడ శ్రేష్ఠమైనవారు ఒక్కరు కూడా లేరు. సత్యయుగంలో ఇలా అనరు. వారైతే సంపూర్ణ నిర్వికారులు, వస్త్రం వికారిగా ఉన్నట్లయితే ఆత్మ మళ్ళీ పవిత్రంగా ఎలా ఉండగలదు. బంగారం పవిత్రంగా ఉంది మరియు ఆభరణం అసత్యమైనదిగా తయారయ్యింది, ఇది ఎలా జరగగలదు. దీనిని బాగా అర్థం చేయించాలి, ఈ సమయంలో శ్రేష్ఠాచారులు ఎవ్వరూ లేరు. తండ్రి గురించి కూడా తెలియదు మరియు పవిత్రంగా కూడా లేరు.

పిల్లలైన మీకు తెలుసు, పేదవారే గుప్త పురుషార్థం చేసి రాజ్య భాగ్యాన్ని తీసుకుంటారు, ఇకపోతే, అందరి వినాశనం జరగనున్నది. ఈ జ్ఞానం భారత్ కోసము. బాబా అంటారు, నా భక్తులకు ఈ జ్ఞానాన్ని వినిపించండి, శివుని పూజారులు కావచ్చు లేక దేవతల పూజారులు కావచ్చు. ఇతర ధర్మాలలోకి కూడా చాలామంది కన్వర్ట్ అయిపోయారు. వాటి నుండి కూడా బయటకు వచ్చేస్తారు. ఇక్కడ ముఖ్యమైన విషయం పవిత్రత, అందుకే అపవిత్ర మనుష్యులు వారిని తమ గురువుగా చేసుకొని తల వంచి నమస్కరిస్తారు. పరమాత్మ అయితే సదా పవిత్రమైనవారు. వారిని సంపూర్ణ నిర్వికారి అని కూడా అనలేము. పరమాత్మ మహిమ వేరు. దేవతలను సంపూర్ణ నిర్వికారి... అని వేరుగా మహిమ చేయబడుతుంది. వారు మళ్ళీ వికారిగా తప్పకుండా అవ్వాల్సిందే. ఈ విషయాలు బుద్ధిలో ధారణ చేసి మళ్ళీ ఇతరులకు కూడా అర్థం చేయించాలి. యాదవులు మరియు కౌరవులు... యథా రాజా రాణి తథా ప్రజ అందరూ వినాశనాన్ని పొందారు. ఇకపోతే, జయ-జయకారాలు పాండవ సైన్యానికి జరిగాయి. వారు గుప్తమైనవారు. శాస్త్రాలలోనైతే పాండవులు పర్వతాలపై కరిగిపోయారని చూపించారు. ప్రళయం యొక్క లెక్కను గురించి చెప్పారు, కానీ ప్రళయమైతే జరగదు. గీత భగవంతుడు చెప్తారు, నేను ధర్మ స్థాపన చేస్తాను. పతిత ప్రపంచంలో పావన రాజ్యాన్ని తయారుచేయడానికి వచ్చాను. రాజయోగాన్ని నేర్పించడానికి వచ్చాను. ఈ ప్రదర్శనీ ఏదైతే ఉందో, అందులో రాజయోగం కూడా నేర్పించడం జరుగుతుంది. మీదంతా అర్థం చేయించడం పైనే ఆధారపడి ఉంది. బాబా చెప్పారు, మనం రాజయోగంలో ఎలా ఉంటాము అన్న చిత్రాన్ని తయారుచేయండి. పైన శివబాబా చిత్రం ఉండాలి. మేము శివబాబా స్మృతిలో కూర్చున్నాము. వారి మతముపై నడుచుకుంటాము. వారు శ్రీ శ్రీ రుద్రుడు, వారు మనల్ని శ్రేష్ఠంగా తయారుచేస్తారు. శ్రీ శ్రీ యొక్క బిరుదు వాస్తవానికి వారిదే. ఈ భారత్ ఎందుకు ఇంతగా పడిపోయింది? ఒకటేమో, ఈశ్వరుడిని సర్వవ్యాపి అని భావిస్తూ కూర్చొన్నారు మరియు స్వయాన్ని ఈశ్వరునిగా భావిస్తూ కూర్చున్నారు.

మీకు తెలుసు, సద్గురువైతే ఒక్క తండ్రి మాత్రమే. ఇది వారి జన్మ భూమి. సత్యాతి-సత్యమైన సత్య నారాయణుని కథను తండ్రే వచ్చి వినిపించి నావను తీరానికి చేరుస్తారు. తండ్రి అంటారు - పతిత-పావన అని అయితే మీరు నన్నే అంటారు కదా. నేనే అందరినీ తిరిగి తీసుకువెళ్ళాలి. ఇది వినాశన సమయము, ఇప్పుడు అన్ని లెక్కాచారాలను సమాప్తం చేసుకొని మనం తిరిగి వెళ్తాము. కొత్త భారత్, కొత్త ఢిల్లీ ఉండాలి అని అందరూ అంటారు. ఇప్పుడు కొత్త భారత్ అయితే స్వర్గంగానే ఉండేది. ఇప్పుడైతే నరకంగా ఉంది కదా. భ్రష్టాచారిగా అవుతూ ఉంటారు. ఇవి అర్థం చేసుకుని మరియు అర్థం చేయించాల్సిన విషయాలు. ఆత్మ మరియు పరమాత్మ యొక్క రూపం కూడా ఎవ్వరికీ తెలియదు.

మేము ఆత్మలము, పరమాత్మ సంతానము అని అయితే అంటారు కానీ నాలెడ్జ్ కావాలి కదా. తండ్రిలో జ్ఞానం ఉంది. ఆత్మలో నాలెడ్జ్ ఎక్కడ ఉంది? ఆత్మలైన మనం ఎన్ని పునర్జన్మలు తీసుకుంటాము, ఎక్కడ ఉంటాము, మళ్ళీ ఎలా వస్తాము, ఎందుకు దుఃఖితులుగా అవుతాము... ఏ మాత్రం వివేకం లేదు. పిల్లలైన మీకు తెలుసు, బాబా ఆత్మలైన మనల్ని పవిత్రంగా చేయడానికి వచ్చారు. కనుక ఆ దైవీ గుణాలు కూడా కావాలి. నేను దేవతగా అవుతున్నాను, కనుక నాలో ఎటువంటి అవగుణము ఉండకూడదు. లేదంటే వంద రెట్ల శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. పవిత్రత యొక్క ప్రతిజ్ఞ చేసి మళ్ళీ ఏదైనా చెడు కర్తవ్యం చేస్తే 100 శాతం అపవిత్రంగా కూడా అయిపోతారు. సర్వీస్ కు బదులుగా ఇంకా డిస్ సర్వీస్ చేస్తారు, అందుకే మళ్ళీ పద భ్రష్టులుగా అవుతారు. ఎల్లప్పుడూ పరస్పరంలో జ్ఞాన చర్చ నడుస్తూ ఉండాలి. మనం బాబా వద్దకు, ముళ్ళ నుండి పుష్పాలుగా లేక మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు, తండ్రి నుండి స్వర్గ వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చాము. ఈ విషయాన్నే ఒకరికొకరు వినిపించుకోవాలి. ఆత్మ మరియు పరమాత్మ యొక్క రూపం కూడా ఎవ్వరికీ తెలియదు. ఆత్మ, పరమాత్మ యొక్క సంతానం అని అంటారు. కానీ నాలెడ్జ్ కావాలి, ధారణ కావాలి, ఎవరైతే మాయావీ విషయాలు మాట్లాడుతారో, ఎవరినైనా దుఃఖితులుగా చేస్తారో, వారిని ద్రోహులు అని అంటారు. ఇది కూడా చూపించారు కదా, అసురులకు జ్ఞానామృతాన్ని తాగించారు, వారు మళ్ళీ బయటకు వెళ్ళి అశుద్ధమైన పనులు చేసేవారు. ఇలాంటివారు కూడా చాలామంది ఉన్నారు, జ్ఞానామృతాన్ని తాగుతూ కూడా ఉంటారు మరియు డిస్ సర్వీస్ కూడా చేస్తూ ఉంటారు. వాస్తవానికి మీరందరూ కన్యలు, అరే, అధర్-కుమారీలకైతే మందిరాలు నిర్మించబడి ఉన్నాయి. దిల్వాడా మందిరమైతే మీ ఏక్యురేట్ (ఖచ్చితమైన) స్మృతిచిహ్నము. మీలో కూడా కొందరి బుద్ధిలో కష్టంగా కూర్చుంటుంది. బుద్ధి చాలా స్వచ్ఛంగా ఉండాలి. మీరిప్పుడు ఈశ్వరీయ పరివారానికి చెందినవారు. కనుక మా నడవడిక ఎంత బాగుండాలి అని ఆలోచించాలి. వీరికి నిజంగా శ్రీమతం లభిస్తుందని మనుష్యులు అర్థం చేసుకోవాలి. ఇక్కడ శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా అవ్వాలి, అప్పుడే అక్కడ పదవి లభిస్తుంది. శ్రేష్ఠంగా ఇక్కడ అవ్వాలి. గృహస్థ వ్యవహారంలో ఉంటూ ఈ అంతిమ జన్మ పవిత్రంగా ఉండాలి. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శుద్ధ భోజనాన్ని తింటూ కూడా ఆత్మను పావనంగా చేయడం కోసం స్మృతి చేసే శ్రమ తప్పకుండా చేయాలి. స్మృతితోనే శ్రేష్ఠాచారిగా అవ్వాలి. వికర్మలను వినాశనం చేసుకోవాలి.

2. ఈ వినాశన సమయంలో ఇంటికి తిరిగి వెళ్ళాలి కావున అన్ని లెక్కాచారాలను సమాప్తం చేసుకోవాలి. పరస్పరంలో జ్ఞాన చర్చ చేయాలి. మాయావీ విషయాలను మాట్లాడకూడదు.

వరదానము:- పవిత్రతా రాయల్టీ ద్వారా బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతను ప్రత్యక్షం చేసే సంపూర్ణ పవిత్ర భవ

పవిత్రతా రాయల్టీయే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత. రాయల్ ఫ్యామిలీకి చెందిన పిల్లలు ఎవరైనా ఉన్నట్లయితే, వారి ముఖం ద్వారా, నడవడిక ద్వారా వీరు ఎవరో రాయల్ కులానికి చెందినవారు అన్నది తెలిసిపోతుంది, అలాగే పవిత్రతా ప్రకాశం ద్వారా బ్రాహ్మణ జీవితం యొక్క పరిశీలన జరుగుతుంది. ఎప్పుడైతే సంకల్పంలో కూడా అపవిత్రత యొక్క నామ రూపాలు ఉండవో, అప్పుడు నడవడిక మరియు ముఖం ద్వారా పవిత్రతా ప్రకాశం కనిపిస్తుంది. పవిత్రత అనగా ఏ వికారము లేక అశుద్ధత యొక్క ప్రభావం ఉండకూడదు. అప్పుడు సంపూర్ణ పవిత్రులు అని అంటారు.

స్లోగన్:- ఎవరైతే వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేస్తారో వారే హోలీ హంసలు.

మాతేశ్వరిగారి అమూల్యమైన మహావాక్యాలు

“ఈ ఈశ్వరీయ సత్సంగం సాధారణ సత్సంగం కాదు”

మన ఈ ఈశ్వరీయ సత్సంగం ఏదైతే ఉందో, ఇది సాధారణ సత్సంగం కాదు. ఇది ఈశ్వరీయ స్కూల్, కాలేజ్. ఈ కాలేజ్ లో మనం రెగ్యులర్ గా స్టడీ చేయాలి, మిగిలినవారైతే కేవలం సత్సంగం చేస్తారు, కొద్ది సమయం అక్కడ విని మళ్ళీ ఎలా

ఉన్న వారు అలాగే తయావుతారు ఎందుకంటే అక్కడ ప్రారబ్ధం తయారయ్యేటువంటి రెగ్యులర్ చదువు ఏమీ లభించదు. అందుకే మన సత్సంగం ఏమీ సాధారణ సత్సంగం కాదు. మనదైతే ఈశ్వరీయ కాలేజ్, ఇక్కడ పరమాత్మ కూర్చుని మనల్ని చదివిస్తారు మరియు మనం ఆ చదువును పూర్తిగా ధారణ చేసి ఉన్నత పదవిని ప్రాప్తించుకుంటాము. ఎలాగైతే రోజువారీ స్కూలులో మాస్టర్ చదివించి డిగ్రీ ఇస్తారో, అలాగే ఇక్కడ కూడా స్వయం పరమాత్మ గురువు, తండ్రి, టీచరు రూపంలో మనల్ని చదివించి సర్వోత్తమ దేవీ-దేవతా పదవిని ప్రాప్తింపజేస్తారు. అందుకే ఈ స్కూలులో జాయిన్ అవ్వడం తప్పనిసరి. ఇక్కడికి వచ్చేవారు ఈ నాలెడ్జ్ ను అర్థం చేసుకోవడం తప్పనిసరి, ఇక్కడ ఎటువంటి శిక్షణ లభిస్తుంది, ఈ శిక్షణ తీసుకోవడం వలన మాకు ఏం ప్రాప్తి కలుగుతుంది! అని. స్వయంగా పరమాత్మ వచ్చి మనల్ని డిగ్రీ పాస్ చేయిస్తారు మరియు ఒక్క జన్మలోనే మొత్తం కోర్సును పూర్తి చేయాలి అని మనమైతే తెలుసుకున్నాము. కనుక ఎవరైతే ప్రారంభం నుండి మొదలుకొని అంతిమం వరకు ఈ జ్ఞానం యొక్క కోర్సును పూర్తి రీతిగా తీసుకుంటారో, వారు ఫుల్ పాస్ అవుతారు, మిగిలిన వారు ఎవరైతే కోర్సు మధ్యలో వస్తారో, వారైతే ఇంత నాలెడ్జ్ ను తీసుకోరు, ఇంతకుముందు ఏం కోర్సు నడిచిందో వారికేం తెలుస్తుంది? అందుకే ఇక్కడ రెగ్యులర్ గా చదువుకోవాలి, ఈ నాలెడ్జ్ ను తెలుసుకోవడం ద్వారానే ముందుకు వెళ్తారు, అందుకే రెగ్యులర్ స్టడీ చేయాలి. అచ్ఛా - ఓం శాంతి.